
**వైభవంగా జరుగుతోంది పెళ్ళి. దంపతులు కాబోతున్న ఇద్దర్నీ చూసి "చూడముచ్చటయిన జంట" అనుకున్నాడు డాక్టర్ మురళి. వాళ్ళు అంతరంగికంగా ముచ్చటగా వుండాలని కోరుకుంది వందన- కాదు-మిసెస్ మురళి.**

అంతరాంతరాల్లో సంఘర్షణ ఆరంభమైంది. స్నాతకమన్నారు. అదొక వింత అనుభూతి. కాశీకి వెళ్ళిపోతానని అలిగి పాంకోళ్ళతో గొడుగేసుకుని వెళ్ళబోతున్న బావని వలదంటూ వారిస్తూ తన సోదరి నిచ్చి వివాహం చేస్తానని బ్రతిమాలుతున్నాడు వధువు అన్నగారు. అదెంతో నచ్చింది మురళికి. వెంటనే తన ప్రేమ వివాహంతో పోల్చుకున్నాడు మురళి. అదొక రకం అని తనే సమాధాన పరుచుకున్నాడు.

బుట్టలో మేనమామ వధువుని కళ్యాణ మండపం దగ్గిరికి తీసుకుని వచ్చేడు. మంత్రాలలో తెరసెల్లా చాటున ఒకరి శిరస్సుమీద ఇంకొకరు జీలకర్రా బెల్లం పెట్టుకోవడం-దాని కనుగుణంగా సన్నాయి వాళ్ళు "మా జానకిని చెట్టబట్టగా మహరాజువైతివి" అని మారుమోగేలా సన్నాయి వాయించడం. ఆ ఘట్టం మరీ మరీ నచ్చింది మురళికి. ఆ వెనువెంటనే మాంగల్యధారణ అవగానే తలంబ్రాలు. వయసుతో నిమిత్తం లేకుండా పెద్దలూ, చిన్నవాళ్ళూ వరపక్షం పోతున్నారు. సిగ్గుతో సంతోషంతో వధువు వరునిపై పోయాల్సిన తలంబ్రాలు అతగాడి భుజాల మీద వంపేస్తోంది. వరుడు మాత్రం చిలిపితనంలో వంతులవారిగా ఆమెను తలంబ్రాలతో నింపేస్తూ ఉక్కిరిబిక్కిరి చేసేస్తున్నాడు. మెళ్ళో మాంగల్యం. వచ్చటి దుస్తులతో పవిత్ర భావం కలిగేంత సౌందర్యంగా వుందా పెళ్ళికూతురు. అప్రయత్నంగా మురళి కళ్ళు వందనని వెదికాయి. పందిరి రాటనానుకుని తిలకిస్తోంది వివాహం. కెంపురంగు పట్టుపేటా, అల్లిక రాజస్థాన్ చీరకట్టి సింపిల్‌గా కెంపుల అడ్డిగ మాత్రమే వేసుకున్నా దేవకన్యలా వుంది తన జీవన సఖి. వధూవరులపై అక్షింతలు వేసి పెరట్లోకి వచ్చి బావి చప్టామీద కూర్చుని సిగరెట్ వెలిగించేడు మురళి. తలనిండా ఆలోచనలు,—ముఖ్యంగా కని పెంచిన తలిదండ్రుల దీవెనలూ వరుసయిన వారి సరసోక్తులూ, అందరి కోరిక ప్రకారం తన వివాహం జరిగిఉంటే. ఆ ఆలోచన తటిల్లతలా వచ్చింది. ఛః ఏమిటి వెర్రి అనుకుని ఆ క్షణానికి మనసు సమాధాన పరుచుకున్నాడు. దూరంనుంచి పెళ్ళి బాజాలు వినిపిస్తున్నాయి. ఎప్పుడొచ్చిందోగాని నిశ్శబ్దంగా వచ్చి వెనక నిలబడింది వందన.




దాదాపు మురళిని పెనవేసుకుంది.

"మురళీ" అంది మెల్లగా

సిగరెట్ అవతల పారేసి "వందనా!" అన్నాడు.

వెన్నెల చల్లగా వాళ్ళిద్దరి మీద కొబ్బరి ఆకుల మధ్యలోంచి వాలుగా పడుతోంది. వెన్నెలని ధిక్కరించే చల్లటి కాంతులతో నిండుగా వున్నాయామె కళ్ళు. ఆ రాగ రంజిత వాతావరణంలో మత్తెక్కిస్తోంది వందన. ఆమె చందమామలా ఉందసలు.

"మాట్లాడవేం?" అన్నాడు చాలా సేపటికి

"మాట్లాడదామనే వచ్చాను. వినే ఓపిక ఉందా?"

"కవ్వించకు ప్లీజ్!"

"మైడియర్ మురళీ, వినండి. సావధానంగా వినండి. ఈ పెళ్ళికి వచ్చినప్పటి నుంచిగమనిస్తూనే వున్నా మీ వైఖరి- మన పెళ్ళి ఇలా ఎందుకు జరగలేదా అని మీలో మీరు మధనపడ్డమూనూ. నాకూ అదే దిగులు. కాని, జీవితంలో అడుగడుక్కీ రాజీపడిపోవడంలోనే అందం. ఆనందం. నాకూ సరదానే. నవ వధువుగా పచ్చటి పారాణి పాదాలతో మీ ఇంట మీ జీవన సఖిగా మీ చేయి పటుకుని అడుగు పెట్టాలని మీ ఇంటి కొత్త కోడలిగా, మరుదులు ఆడబడుచులూ వదినా, వదినా అనాలని, అత్తగారూ, మామగారూ 'అమ్మాయ్' అంటూ పిలిస్తే మురిపెంగా వినాలని తీరని కోరిక. డాక్టర్ వందనాదేవి. మిసెస్ మురళీమోహన్ ఈ రకపు పిలుపులతో విసిగి వేసారిపోయాను. మీతో జీవితం వ్యర్థమే! ఖర్మకాలి ఏడాదికోసారి ఏదయినా సినిమాకి వెళ్ళినట్లయితే వెంటనే కబురు. యమ అర్జంట్ కేస్ మీరే రావాలనీ. "సారీ! వందనా వెంటనే వచ్చేస్తా"నంటూ. మీరువెళ్ళిపోతారు. నిస్సహాయంగా నేనింటికి వెళ్ళిపోవడం పరిపాటి. నిండయిన వెన్నెల రాత్రులలో ఒకరి సమక్షంలో మరొకరం. హాయిగా కూర్చుని "స్వీట్‌నథింగ్స్" చెప్పుకోవడం గత జన్మ మధుర స్మృతులు. నాకీజన్మకి అదొక తీయని కల!

"అయినా నో రిగ్రెట్స్ మురళీ! కారణం నీవూహించుకున్నదీ నిర్మోహ

మాటంగా నాతో అన్నదీకాదు. ఎవరూ గతిలేక నా వెంటపడి నన్ను చేసుకున్నా వనే నేనెప్పుడూ పొరపడలేదు బహుశా నిజం కావచ్చు. ఏ మొగవాడిలోనూ చూడని అపూర్వ వ్యక్తిత్వం నా భర్తగా నీకుంది. ఏ ఒకరిలోనూ చూడని సాన్నిధ్యంలోను కొరకని అపరిమితమయిన మనశ్శాంతి నాకు దొరుకుతుంది నా మురళి సన్నిధిలో!

"నేనూ సైకాలజీ చదివేను అందులో డాక్టరేట్ పొందేను అందుకనే వివాహ వేదిక మీద వధూవరుల ప్రతి చర్యకి నీ మనసెంత తపిస్తోందో గ్రహించగలిగేను. అయాం సారీ. మనిద్దరమూ మళ్ళీ వివాహం చేసుకోలేం కదా? పోనీ నీవు మరో భార్యని వివాహం చేసుకుంటానంటే "మీ దయ!" అనే పాతకాలం అమ్మమ్మని మహాపతివ్రతని కాదు కదా?"

"వందనా! ఆగు!" దాదాపు అరిచినంత గట్టిగా అన్నాడు మురళి లేచి నిలబడుతూ

ఆ వెన్నెల వెలుగుల్లో ఒకరికొకరు మరింత దగ్గిరగా నిలబడి వున్నారు.

"వందనా నా వీక్‌నెస్‌ని ఎంత అద్భుతంగా అర్థం చేసుకున్నావ్! చక్కగా వర్ణించేవ్. సందర్భానుసారంగా అందుకు నీకు నా హృదయపూర్వక అభినందనలు. కాని వందనా మరో పెళ్ళి చేసుకుని ఇంకో రకపు జీవితం గురించి ఆలోచించే దౌర్భాగ్యుడిని మాత్రం కాను వందనా-"

"ఇంకా వినండి డాక్టరుగారూ! మీరు మీ లాజిక్స్‌తో గంటలు గంటలు ఏకరువు పెట్టి నవ్వి మాట్లాడగలరు. అదేమని అడిగితే ప్రొఫెషన్— తప్పదు అదే మీ జవాబు. మీరూ నేనూ ఏకాంతంగా గడపడమే దుర్లభం. మీ భార్యగా, మీ ప్రియమయిన వందనగా కాకుండా స్త్రీగా నాకు కొన్ని సహజమయిన కోరికలు వున్నాయి. "నీకీ చీర బాగుంది. ఏ విచాళ రోజూకన్నా బాగున్నావ్" అనే పదిసేలు నాకు. అలనాటి రుక్మిణిగా నీవెంటబడి, నా స్వంతం చేసుకోగలిగానుగాని నీ ప్రేమ పొందలేక పోయాను. నీ ఫ్రెండ్‌గా, మిస్ వందనగా నిన్నెంతో ఆకర్షించేను నా కొంగు తగిలితే పరవశించిపోయేవాడివి. ఈనాడు మిసెస్ మురళిగా నీ గృహానికి అలంకారమైనాను. నీ పరిభాషలో అది "వందన కోసం సర్వం త్యాగం చేయడం" అలసిపోయి ఆగిపోయింది వందన.

ఆమె ఆవేదన చూసి బాధపడ్డాడు మురళి ఇంకా కోపంగా ఆమె ఏదో అనేలోగ "యూ సెంటిమెంటల్ ఫూల్" అంటూ ఆమె బుగ్గపై చిటిక వేశాడు.

"అలాగే మాటలలో మాయ చేసి మోసం చేస్తారండి. నేనందరికీ చెప్పేస్తా నీ సమయంలోనే. ప్రేమించి



వసంతలక్ష్మి

# మబ్బులు

"చదువు, డబ్బు, హోదా అన్నీ వుండి సమస్యలు లేని జీవితం గడపగలవాళ్ళు కూడా, చిన్నపాటి అసంతృప్తికి తట్టుకోలేక అనవసరపు అశాంతిలో ఎలా చిక్కుకుంటారో తెలియచెప్పే కథ—"

మాత్రం పెళ్ళి చేసుకోవద్దని" అంది వందన.

"తొందరగా సమయం మించిపోగలదు" హాస్యం వర్షించేదు

* * *

"అబ్బా! మహ విసుగ్గా వుంది. ఏ రిజిష్టర్ మారేజో చేసుకుని గ్రాండ్‌గా పార్టీ యిస్తే సుఖమూ వుండేది. ఈ ఖర్చుతో ఇంటికి కావల్సినవి అమర్చుకోగలిగే వాళ్ళం" విసుగ్గా అన్నాడు కొత్త పెళ్ళి

పవిత్ర రుద్రాక్ష

పవిత్ర రుద్రాక్షలు 1 నుండి 14 ముఖములు గౌరీశంకర్, రుద్రాక్ష, చందన్, తులసి, జపమాలలు, అదృష్ట నవరత్నములు లభించును. కోరిన వారికి ధరలపట్టికపంపబడును. దయ చేసి సంప్రదించండి.

SHREE JAGADAMBA BHAWAN (A.J.) SONIPAT— 131 001.

అందరినీ అలరించే

"జ్యోతి చిత్ర"

చదివి ఆనందించండి!

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

మా చికిత్సవల్ల తెల్లమచ్చలు గలవారికి పూర్తిగా నయం అవడం ద్వారా మా వైద్యం మంచి కీర్తిని పొందింది. ప్రచారం నిమిత్తం ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా ఇవ్వబడును. మొదటి కోర్సు తోనే మచ్చల రంగు మారడం ఆరంభమవు తుంది. జబ్బు వివరాలు వ్రాయండి.

GAUTAM CHIKITSALAYA (S-DD)

(P.O.) KATRI SARAI (GAYA)

డా॥పి.వి.కె.రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్




వైద్యవిద్వాన్, వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్న దగుట, శీఘ్ర స్ఖలనము-శుక్లనష్టము, సుఖ రోగము లకు మానసిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్,

టి. వి. రోడ్, తెనాలి, ఫోన్ : 700.

SUVARNA




కొడుకు కృష్ణ.

"గట్టిగా అనబోకు! మావారు అందుకు అంగీకరించరు" అంది వందన

"ఎంతయినా మా వందన తెలివయిన అమ్మాయి"- అన్నాడు కృష్ణ. జవాబుగా నవ్వాడు మురళి.

"చూడు వందనా! అత్తగారూ, ఆడ పడచు లాంఛనాలూ, అలకపాన్పులూ, వినోదాలూ, ఇవన్నీ ఎవరో పొద్దుపోక వేసిన వెర్రితలలు, డబ్బు రాబట్టగల సమ ర్థులు—" కసిగా అన్నాడు కృష్ణ.

"భోజనాలకి రమ్మంటున్నారు" అనే పిలుపుకి లేచారందరూ.

* * *

"అమ్మాఉత్తరం" అంటూ ప్యూను నాయర్ ఓ కవర్ అందించేడు. నిద్ర మైకంలో ఎడ్రస్ చదివింది. చి॥ సౌ॥ వందన అని వుంది. మత్తు వదిలి, ఉత్తరం చించింది.

"శ్రీమతి వందనా!

ఆగ్రహించక కించిత్ అనుగ్రహంతో ఈ నా ఉత్తరం సాంతం చదువు. డాక్టర్ మురళి అపూర్వ వ్యక్తి. అసాధారణ మయిన విలువలు సంతరించుకున్నవారు. చిన్నదానివయినా నీముందు పొగడకూడదు. మీరిద్దరూ సముఉజ్జీలే. అంపలో నీకు ఆవే శం అధికం.

బంగారు పువ్వులతోపూజచేసి ఉంటావ్ అందుకనే మురళి నీ స్వంతం అయ్యాడు.

చందమామా, వెన్నెలా, "స్వీట్ నథింగ్స్" వీటితోపాటు అడపా, తడపా, అలకలూ, అల్లరులూ, ఉంటేనే అంద మైన జీవితం. కాని ఒకసారి ఆలోచిం చుకో! అహరహ్నలూ, అదే వెన్నెలా, అవే మాటలూ, ఆ కులాసా షికార్లూ ఎంత విసుగు కలిగిస్తాయో!" మళ్ళీ ఆలోచించుకో, అవేలేని జీవితం ఎడారి.

వందనా! మురళిగారి ప్రొఫెషన్ వేరు. తప్పనిసరి పరిస్థితులలో రాత్రింబవళ్ళు ఆ వృత్తికి అంకితం కావాలి. అవన్నీ తెలిసే అంగీకరించే అతని చేయి పట్టేవ్! అలాగే జీవితాంతం వదలకుండా నిలబడు. ఆయనగారి లోపాలు వెతకడం మానేసి. మంచి వెతుకు. నీకే జీవితమే బాగుందని

బాల గోపాలం



చం[illegible]మామ కావాలా ?

ఫొటో : సత్యవతి. నూజివీడు

పిస్తుంది. చక్కగా గొప్ప చదువు చదివావ్. ఉద్యోగం చెయ్యి. లేదా నీ పెళ్ళి ఆలోచనలకి టైము లేదనిపించే బంగారు పాపని కను. బోలెడు కాలక్షేపం. త్వరలో నీ ఆతిథ్యం స్వీకరించడం కోసం నేనూ, నీ సోదరి విజయా వస్తున్నాం. నీకు, ముసలికి నా శుభాకాంక్షలు

—బావ కృష్ణ"

అంతలో—

"అమ్మా! డాక్టర్ గారు రాత్రివస్తారుట. ఇదుగో ఈ కవరు మీకివ్వమన్నారు" అంటూ లేత నీలికవరందించి వెళ్ళిపోయాడు హాస్పిటల్ బాయ్.

"నా వందనా!

నా మనసు బాగాలేదు. నిన్ను కన్విన్స్


దీని తెలుపుచేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి:

# సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు మరే ఇతర డిటర్జెంట్ బిళ్ల లేదా బార్ కంటే తెలుపు




ప్రతిసారీ క్రమం తప్పకుండా సూపర్ రిన్ వాడి మీ బట్టలు మరింత తెల్లగా ఎలా అవుతాయో చూడండి. మరే ఇతర డిటర్జెంట్ బిళ్ల లేదా బార్ కంటే ఎంతో తెల్లగా ఉతుకుతుంది సూపర్ రిన్. ఎందుకంటే, సూపర్ రిన్‌లో ఉంది ఉత్తమమైన తెలుపుచేసే శక్తి. దీని తెలుపు చేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి.




## మరే ఇతర డిటర్జెంట్ బిళ్ల లేదా బార్ కంటే మరింత తెలుపు చేసే శక్తి

హిందూస్తాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పాదన.

లింటాస్—RIN. 34-203 TL (RR)




చేసి లాలించగల మాటలు నాకు రావు. నా మాటలు నా హృదయంలోనే వుండి పోతాయి. ఆవేళ మీ బావ వివాహం నాలో సంచలనం కలిగించిన విషయం నిజం! కాని క్షణికం! దంపతులం కాదు. మనం స్నేహితులం.

కాని ఆవేళ వివాహం గురించిన నా భావన నీకుకాక వేరెవరికి చెప్పగలను?

ఉచితము! ఉచితము!

**తెల్లమచ్చలు**

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు:

Bharat Ayurvedashram
P.O. Katri Sarai (Gaya)

చెప్పాల్సిన అవసరం నాకేమిటి?

తెరసెల్లా తొలగించేక ఓరచూపులతో, సిగ్గుతో, భయంతో, కాంక్షలతో ఒకరి నొకరు చూసుకోవాలనే తాపత్రయంతో వున్న వధూవరులని చూడగానే సరిగ్గా అదే పరిస్థితులలో మనిద్దరినీ ఊహించుకున్నాను. మాంగల్యమనే మూడు ముళ్ళ బంధంతో తన స్వంతం చేసుకున్న మీ బావని చూడగానే మన వివాహమూ అలా జరిగి వుంటే బాగుండేది అనిపించింది ఒక్క-క్షణం.

నా వందన కెంపురంగు రాజస్థానీ చీర లోనే కాదు. పది రూపాయల వెల తక్కువ చీరలో కూడా నా కాహ్లాదంగానే వుంటుంది. అందుకనే ఏం మాట్లాడను. రొటీన్ లైఫ్‌లో ఏముంటాయి? బైదివే నాకంతగా మాట్లాడం చేతకాదు. అందుకని మన్నించాలి. మనిద్దరమూ ఒకటే కాబట్టి సాధారణంగా పొగడను. అలా పొగిడితే నన్ను నేనే పొగుడుకునట్టుగా ఉంటుంది.

మరోమాట!

ఏ కల్పనలూ నన్ను కదల్చలేవు. రెచ్చగొట్టినా, కవ్వించినా, కోపం తెప్పించినా ఆ అధికారం నీది.

నీ ఆరాధకుడిని —

నీ సేవకుడిని.

నీలా నేను కవిత్వం రాయలేను. మైడియర్ వందనా!.. కోటి కోటి జన్మల కయినా మనిద్దరమే జంటగా ఉండాలి. మన్నించేనని నీ మధుర స్వరంతో ఆహ్వానించాకనే నేనింటికి వస్తాను.

నీ టెలిఫోన్ కాల్‌కోసం వెయిట్‌చేస్తూ

—నీ నీ నీ మురళి.

అతని హృదయం తెలిశాక తనకి లోకాలన్నీ జయించినంత ఆనందం కలిగి కళ్ళు చెమ్మగిల్లాయి. తడబడే అడుగులతో ఫోనువైపు నడిచింది వందన.

మరు నిముషంలో మురళి ఆసుపత్రిలో అతని టేబులుమీద టెలిఫోను గణగణ మ్రోగింది. ●